క్లుప్తంగా

ఓట్లు గల్లంతు


నందిపేట్‌లో ఓటు వేసిన అన్నారం గ్రామానికి చెందిన ప్రియాంక

డొంకేశ్వర్(ఆర్మూర్): డొంకేశ్వర్ మండలంలోని పలు గ్రామాల్లో ఓట్లు గల్లంతయ్యాయి. అన్నారం గ్రామానికి చెందిన అట్టోలి ప్రియాంకకు ఇటీవల ఓటు హక్కు వచ్చింది. అయితే, ఓటరు కార్డుపై అన్నారం గ్రామం చిరునామా ఉన్నప్పటికీ గ్రామానికి సంబంధించిన జాబితాలో పేరు లేదు. దీంతో ఆందోళనకు గురైన ప్రియాంక తన ఓటు ఎక్కడుందోనని ఆరా తీసి నందిపేట్ మండల కేంద్రంలో ఉన్నట్లు గుర్తించింది. వెంటనే 14 కిలోమీటర్లు ప్రయాణం చేసి నందిపేట్‌లో తన ఓటు హక్కును వినియోగించుకుంది. అదే విధంగా డొంకేశ్వర్‌కు సంబంధించిన కొంతమంది ఓటర్ల పేర్లు నడ్కుడలో, నడ్కుడకు చెందిన వారి పేర్లు డొంకేశ్వర్ ఓటరు జాబితాలో నమోదయ్యాయి. అలాగే చిన్నయానం ఓటర్ల పేర్లు గాదేపల్లి పోలింగ్ స్టేషన్‌లో కాకుండా సిర్పూర్‌లో నమోదుకావడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు.

పోలింగ్ కేంద్రాల్లో వైద్య శిబిరాలు



మోర్తాడ్(బాల్కొండ): ఓటు వేసేందుకు వచ్చిన వారు అస్వస్థతకు గురైతే వారికి వెంటనే వైద్య చికిత్స అందించేందుకు పోలింగ్ కేంద్రాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. జిల్లాలోని 1,549 పోలింగ్ బూత్‌లలో ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, రెండో ఏఎన్‌ఎంలతో వైద్యారోగ్య శాఖ శిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను సైతం అందుబాటులో ఉంచింది. ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందికి టీఏ, డీఏ చెల్లిస్తారో లేదో అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. ఎన్నికల అధికారులు దీనిపై స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

ఓటేసిన మేడపాటి దంపతులు



బోధన్: పట్టణంలోని విజయమేరి హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఓటు వేశారు. ప్రకాశ్‌రెడ్డి దంపతులతోపాటు వారి కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

శబరిమలకు పాదయాత్ర



వర్ని: వర్ని కి చెందిన ఐదుగురు అయ్యప్ప మాలధారులు శబరిమలకు గురువారం పాదయాత్ర ప్రారంభించారు. మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రగా బయల్దేరారు. 41 రోజులపాటు 1600 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించి జనవరి 11వ శబరిమలకు చేరుకుంటామని గురుస్వామి గంగాధర్ తెలిపారు.

బోధన్‌లో స్వల్ప లాఠీచార్జి

బోధన్‌టౌన్/బోధన్‌రూరల్/నవీపేట/రెంజల్ (బోధన్): బోధన్ పట్టణంలో రెండుచోట్ల, నవీపేటలోని బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం పరిసరాల్లో స్వల్ప లాఠీచార్జి జరిగింది. బోధన్ పట్టణంలోని విజయ మేరి పాఠశాల పోలింగ్ బూత్, ఆచన్‌పల్లిలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఒకే చోట ఉండి వాగ్వాదానికి దిగడంతో పోలీసులు స్వల్ప లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. తమ వార్డును అభివృద్ధి చేయలేదని, తాము ఓటు వేయబోమని నిరసన తెలిపారు. కాలనీలోకి ఎవ్వరూ రాకుండా ముళ్లపొదలను రోడ్డుపై వేశారు. సమాచారం తెలుసుకున్న అడిషనల్ డీసీపీ గిరిరాజ్ కాలనీ వాసులతో మాట్లాడి సముదాయించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరడంతో వారందరూ ఓట్లు వేశారు. ఎమ్మెల్యే షకీల్ తన కుటుంబ సభ్యులతో పట్టణంలోని శక్కర్‌నగర్ కాలనీ ప్రభుత్వ బాలుర బాలికల పాఠశాల పోలింగ్‌కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీపీతోపాటు పోలీసులు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, కొడుతున్నారని ఆరోపించారు. పెంటాఖుర్దుతోపాటు పట్టణంలోని పలుచోట్ల ఈవీఎంలు నెమ్మదిగా పనిచేస్తున్నాయని రిటర్నింగ్ అధికారికి తెలిపినా స్పందం లేదన్నారు. అనంతరం పోలింగ్ సరళిని పరిశీలించారు. బోధన్ మండలంలోని పెగడపల్లిలో ఏజెంట్ల విషయంలో స్వల్ప వివాదం చోటుచేసుకోగా, పోలీసులు సమస్యను పరిష్కరించి పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు


బాడ్సిలో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళా ఓటర్లు


పడకల్‌లో క్యూలో ఉన్న ఓటర్లు


ఘన్‌పూర్ గ్రామంలో ఓట్ల కోసం బారులు తీరిన ఓటర్లు

బారులు తీరి.. బాధ్యతగా ఓటేసి..

- చైతన్యం చాటిన ఓటర్లు
- జిల్లాలో ముగిసిన పోలింగ్

సాక్షి నెట్‌వర్క్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లోగల పోలింగ్ కేంద్రాల వద్ద ఓటేసేందుకు ఓటర్లు బారులు తీరారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటలు దాటిన తర్వాత కూడా కొనసాగింది. 5గంటల లోపు పోలింగ్ కేంద్రానికి చేరుకొని క్యూలైన్లో ఉన్న ఓటర్లను ఓటు వేసేందుకు అధికారులు అనుమతి ఇచ్చారు. రూరల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సిరికొండ మండలం రావుట్లలో కుటుంబసభ్యులతో కలిసి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి నిజామాబాద్ రూరల్ మండలం గూపన్‌పల్లిలో కుటుంబసభ్యులతో కలిసి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. రూరల్ బీజేపీ అభ్యర్థి కులాచారి దినేష్‌కుమార్ డిచ్‌పల్లి మండలం అమృతాపూర్ గ్రామంలో కుటుంబసభ్యులతో కలిసి తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు ధర్మారం(బి) గ్రామంలో, మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాధర్‌గౌడ్ రాంపూర్ గ్రామంలో, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి ముల్లంగి(ఐ) గ్రామంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు నియోజకవర్గంలోని అన్ని మండలాలు కలియతిరుగుతూ పోలింగ్ సరళిని తెలుసుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో ముచ్చటించి ఎవరికి వారే గెలుపుపై ధీమా వ్యక్తం చేశారు.

రూరల్‌లో 72.67శాతం ఓటింగ్..

నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో 293 పోలింగ్ కేంద్రాలు ఉండగా, సాయంత్రం 5 గంటల వరకు 72.67 శాతం పోలింగ్ నమోదు అయినట్లు రిటర్నింగ్ అధికారి రాజేంద్ర కుమార్ తెలిపారు. పలు గ్రామాల్లో 5 గంటల తర్వా త కూడా ఓటింగ్ ఇంకా కొనసాగుతుండటంతో తుది పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది. మోపాల్ మండలంలో 75శాతం పోలింగ్ నమోదైంది. మండలంలోని చిన్నాపూర్‌లోగల పోలింగ్‌కేంద్రం 71లో అత్యధికంగా 86శాతం నమోదైంది. సిరికొండ మండలంలో 77.06 శాతం పోలింగ్ నమోదైంది. న్యావనందిలోని 260 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో గంటన్నర పాటు అంతరాయం నెలకొంది.


అర్సపల్లిలో..




తిర్మన్‌పల్లిలో..


నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఓటేసిన యువత



జీజీ కళాశాలలో ఓటేసిన ట్రాన్స్‌జెండర్లు.. నగరంలో చంటిపాపతో పోలింగ్‌కేంద్రానికి వచ్చిన మహిళ



నగరంలో పోలింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బిగాల.. ధర్పల్లిలో ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



ఓటర్లకు నమస్కరిస్తున్న అర్బన్ బీజేపీ అభ్యర్థి ధన్‌పాల్.. అర్గుల్‌లో రూరల్ అభ్యర్థి దినేశ్ కులాచారి



నగరంలో ఓటర్లను కలిసిన అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ .. నల్లవెల్లిలో రూరల్ అభ్యర్థి భూపతిరెడ్డి


కంజర్‌లో ఓటేసేందుకు వృద్ధురాలిని వీల్‌చైర్‌పై తీసుకువస్తున్న సిబ్బంది.. తిర్మన్‌పల్లిలో.. ధర్మారం(బి) గ్రామంలో.. నగరంలో.. అర్గుల్‌లో ఓటు వేసి వస్తున్న వికలాంగురాలు.. గుండారంలో వృద్ధుడు




ఇందల్వాయిలో ఎన్నికల సందర్భంగా మూసి ఉంచిన వ్యాపార సముదాయాలు.. గన్నారంలో కార్యకర్తలతో చాయ్ తాగుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి.. ఖలీల్‌వాడిలో ఓటర్ల స్లిప్‌లను పరిశీలిస్తున్న సిబ్బంది

ఓటేసిన ప్రముఖులు






సిరికొండలో కాంగ్రెస్ నేత తాహెర్.. దమ్మన్నపేటలో జెడ్పీటీసీ సుమన రవిరెడ్డి.. ధర్మారం(బి)లో మాజీ మంత్రి మండవ.. సింగంపల్లిలో మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి.. బోర్గాం(పి)లో నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి


నగరంలో 'మంచాల' ట్రస్ట్ చైర్మన్ జ్ఞానేందర్..


కాంగ్రెస్ నాయకులు మహేశ్‌కుమార్‌గౌడ్ ..


మానాల మోహన్‌రెడ్డి..


మేయర్ నీతూకిరణ్..


జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్

మొదటిసారి ఓటేసి..


తాటిపల్లిలో దిలీప్


ఘన్‌పూర్‌లో నరేష్..


నగరంలో యువతుల సెల్ఫీ



గూపన్‌పల్లిలో తొలిసారిగా ఓటు హక్కును వినియోగించుకున్న యువతీయువకులు.. బ్యాంక్ కాలనీలో..

డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన నరేష్ అనే యువకుడు విదేశాలకు వెళ్లాడు. స్వగ్రామంలో పోలింగ్ సందర్భంగా రూ.30వేలు ఖర్చు చేసి మరీ స్వదేశానికి వచ్చాడు. అనంతరం ఓటు హక్కు వినియోగించుకునేందుకు గ్రామంలోని పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకున్నాడు. అలాగే సిరికొండ మండలంలోని తాటిపల్లి గ్రామానికి చెందిన బుక్య దిలీప్‌కుమార్ అమెరికాలో చదువుతున్నాడు. అమెరికా నుంచి గురువారం ఆయన గ్రామానికి వచ్చి, ఓటు వేశాడు. అలాగే నగరంలో పలువురు యువతీయువకులు మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకొని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం సెల్ఫీలు తీసుకున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2 ఆదికేశవ(తెలుగు)-10.40,1.35, 7.25,10.30; సౌండ్ పార్టీ(తెలుగు)-4.30

స్క్రీన్-3 కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.35, 4.25,7.40,10.25; మంగళవారం(తెలుగు)-1.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.30; కీడా కోలా(తెలుగు)-1.30; ఆదికేశవ(తెలుగు)- 4.10,10.25; టైగర్-3(హిందీ)-7.00

స్క్రీన్-2 కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.00, 1.00,7.10,10.10; మంగళవారం(తెలుగు)-4.00

స్క్రీన్-3 టైగర్-3(హిందీ)-12.25,3.50; పర్ఫ్యూమ్(తెలుగు)-7.15; మంగళవారం(తెలుగు)-10.10

స్క్రీన్-4 సౌండ్ పార్టీ(తెలుగు)-1.45; మాధవే మధుసూదనా(తెలుగు)-4.30; నెపోలియన్(ఇంగ్లీష్)-9.50

దేవి ఆదికేశవ(తెలుగు)

నటరాజ్ కోట బొమ్మాళి పీఎస్(తెలుగు)

లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)

విజయ్ మంగళవారం(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	63,300	వెండి (కిలో)	80,050
22 క్యారెట్స్	58,367		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	16	30
బీర్నిసుకాయ	50	70	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	15	30
వంకాయ	10	20	బీట్‌రూట్	30	60
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	30	50
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	20	40
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్